తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

14 జనవరి 2025

సంపుటి : 204

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
14 జనవరి 2025
సంపుటి : 204
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ,తరంగాలు
ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.
-మిగతా 2 లో



## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

హైదరాబా
కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో
-మిగతా 2 లో




పాఠకులకు..
శ్రేయోభిలాషులకు..
ప్రకటనకర్తలకు..
సంక్రాంతి శుభాకాంక్షలు

## సెలవు

నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున బుధవారం , గురువారం పత్రికా వెలువడదు..
పునర్దర్శనం శుక్రవారం



# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం



- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

ఖమ్మం,తరంగాలు
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా
-మిగతా 2 లో



## జపాన్‌లో మరోమారు భూకంపం

సునామీ హెచ్చరికలు జారీ

టోక్యో,
జపాన్‌లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటల సమయంలో దేశ నైరుతి ప్రాంతంలో 6.9 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు దేశ వాతావరణ ఏజెన్సీ తెలిపింది. క్యుషు ద్వీపంలోని మియాజాకి ప్రాంతంలో 37 కిలోమీటర్ల లోతులో భూకంప
-మిగతా 2 లో



## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి

ఖమ్మం,తరంగాలు
:తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామిని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు
-మిగతా 2 లో

# ప్రారంభమైన మహాకుంభమేళా

## తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు

- లక్షలాదిగా తరలివచ్చిన నాగ సాధువులు..
- ప్రత్యేక ఆకర్షణీయంగా మహిళా నాగ సాధువులు
- 40 కోట్ల మంది వస్తారని అంచనా...
- ఈ కుంభమేళా చూడటం అదృష్టంగా భావిస్తున్న జనం




ప్రయాగ్‌రాజ్,తరంగాలు
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
-మిగతా 2 లో



## వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

-నామినేషన్ వేసిన సీఎం అతిషి

న్యూఢిల్లీ,
దేశ రాజధాని దిల్లీలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. కల్కాజీ నియోజకవర్గం నుండి ఆమె
-మిగతా 2 లో



## అనుమతులతో లెక్కలేదు

బరులు ఏర్పాటు యధాతథం
గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలకు రెడీ

భీమవరం,తరంగాలు
సంక్రాంతి కోడి పందాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా బరులు రెడీ అయ్యాయి. పందాల నిర్వాహకులు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా పందాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వందకుపైగా కీలక బరులు ప్రారంభించడానికి సర్వం
-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)

నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు.

ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ చీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాధ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాధపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

(మొదటి తరువాయి)

నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ. 12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ప్రారంభమైన మహాకుంభమేళా

(మొదటి తరువాయి)



సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు. మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# అనుమతులతో లెక్కలేదు

(మొదటి తరువాయి)

సిద్ధమైంది. అయితే ఇప్పటికే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాల బరులు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ అవి ఈ పండుగ సీజన్‌లో ఖచ్చితంగా అమలయ్యే అవకాశాలు లేనట్టు తెలుస్తుంది. పోలీసు యంత్రాంగం కూడా చేతులెత్తేయడంతో పబ్లిక్‌గా బరులు ప్రధాన రహదారుల చెంతనే ఏర్పాటవుతున్నాయి. వీటిని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు సైతం ముందుకు వస్తుండడంతో అధికారులు చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినాల ముసుగులో జూద క్రీడల నిర్వహణకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జోరుగా కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలవ్యాప్తంగా కోడిపందాల నిర్వాహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొబ్బరితోటలు, ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసుకుని అక్కడ ట్రాక్టర్లుతో చదును పనులు చేయిస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు వాటి చెంతనే గుండాటలు ఆడుకునేందుకు రూ. లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరిగిపోతున్నాయని చెబుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. గతం కంటే భిన్నంగా జిల్లా వ్యాప్తంగా భారీగా పందెం బరుల ఏర్పాటుకు కూటమి నేతలతో పాటు వైసీపీ నేతలు కూడా ఎవరికి తగిన తీరిలో వారు బరుల ఏర్పాటులో రంగంలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బరులు నిర్వహిస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల, కాట్రేనికోన మండలం చెయ్యేరు, ముమ్మిడివరం మండలం కొత్తలంకలతో పాటు ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, అమలాపురం మండలంలోని అనేక ప్రాంతాలతో పాటు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో భారీగా పందెం బరులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

# జపాన్‌లో మరోమారు భూకంపం

(మొదటి తరువాయి)

కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే మియాజాకితోపాటు కొచీ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. గతేడాది ఆగస్టులోనూ జపాన్‌లో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. 6.9, 7.1 తీవ్రతతో ఏర్పడిన రెండు శక్తిమంతమైన భూకంపాలు నైరుతి దీవులైన క్యుషు, షికోకులను కుదిపేశాయి. అనేక ప్రాంతాలకు అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గతేడాది జనవరి 1న సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంలో 300 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే.

# వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

(మొదటి తరువాయి)

పోటీకి దిగుతున్న సంగతి తెలిసిందే. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు కల్కాజీ నియోజకవర్గంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అతిషితో పాటు ఆప్ నేత మనీష్ సిసోడియా కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేశానని అన్నారు. కల్కాజీ ప్రజలు తన కుటుంబమని, వారు తనను సోదరిగా, కుమార్తెగా భావిస్తారని అన్నారు. తాను కేవలం ఈ నియోజకవర్గ ప్రతినిధిని మాత్రమే కాదని, వారి జీవితంలో ఓ భాగంగా భావిస్తారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆప్ కట్టుబడి ఉందని అన్నారు. బిజెపి పేదలకు వ్యతిరేకి అని, మురికివాడలకు వ్యతిరేకి అని దుయ్యబట్టారు. అతిషీకి పోటీగా బిజెపి నుండి రమేష్ బిదూరి, కాంగ్రెస్ నుండి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాలు బరిలోకి దిగుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈక్రమంలోనే ఢిల్లీఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించారు. దీనికి మంచి స్పందన లభించింది. ఒక్క రోజులోనే రూ. 19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆతిశీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ క్రౌడ్ ఫండింగ్‌ను ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు రూ. 40లక్షలు కావాలని, అంత డబ్బు తన వద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఇందుకోసం ఓ ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. అందులో ఇప్పటివరకు 443 మంది దాతలు రూ. 19.26లక్షలు విరాళంగా అందించారు. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. గత రెండు పర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉత్సాహంగా ఉంది.

# మేమెంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందే....

**-బీసీ నేత ధనుంజయ నాయుడు**



**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి13,తరంగాలు**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో బీసీ నాయకులతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూగత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 45 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 50% రిజర్వేషన్ ఇవ్వాలనిహైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని, కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తరచూ పార్టీ మారే బీసీ నాయకులు, తరచూ సంఘాలు మారి కొత్త కొత్త సంఘాల పేరుతో పత్రిక ప్రకటన ఇచ్చే బీసీ నాయకులు, ఆత్మ పరిశీలన చేసుకోవాలని 42 శాతం అనేది బీసీల ఆకాంక్ష కాదని జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్ కావాలని బీసీల ఆకాంక్ష అని అందుకోసం త్వరలో హైదరాబాదు కేంద్రంగా రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి ఉన్నారు.

## మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మార్క్‌ఫెడ్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్,డి సి ఎం ఏస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల బోగి,మకర సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపి,నిండు నూరేళ్ళు,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,ఉండేటి శాంతివర్ధన్,ఉండేటి ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణను తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో అమలుచేయాలి





**-ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంక కు డప్పేసుకొని తరలి రావాలి**

**- జనవరి 27న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి డప్పు ప్రదర్శన ను జయప్రదం చేయండి ఎం ఆర్ పీ యస్ నేతలు**

**- నల్ల చంద్ర స్వామి మాదిగ,**

**- మంద శంకర్ మాదిగలు**

**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను తెలంగాణ రాష్టంలో తక్షణ మే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పి ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పియస్ నేతలు యం యస్ పీ జిల్లా అధ్యక్షులుశనల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుంది కాబట్టి మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమించి పోరాటం చేస్తే ఆగస్ట్ 01న సుప్రీం కోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకోవచ్చు అని తీర్పునిస్తే తెలంగాణ రాష్టంలో అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నందుకు నిరసనగా ఫిబ్రవరి 07న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలచి అశువులు బాసిన పెద్దలు మంద జగన్నాధం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు బొట్ల నర్సింహ్మ మాదిగ, కొల్లూరి స్వామి మాదిగ, మండల అధ్యక్షులు ఆడేపు శ్రీనివాస్ మాదిగ, మండల నాయకులు కొంపల్లి పరుశరామ్ మాదిగ, మహిళా నాయకురాలు జయమ్మ చమర్, గంధమల్ల మధు,బొట్ల మహేష్ మాదిగ, వంగపల్లి నరేష్ మాదిగ, వంగపల్లి సురేష్ మాదిగ, నరేష్ మాదిగ, బీసి సంఘాల నుండి బుగ్గ శ్రీను, బాల్ద లింగం, బంగారి, మొగిలి, మధు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధాపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**మఠంపల్లి, జనవరి 13,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వర్ధాపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక సోమవారం మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షుడు మల్లారపు దేవయ్య, ఉపాధ్యక్షుడు అమరారపు సైదయ్య,అధికార ప్రతినిధిమీసాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి అమరారపు సోమయ్య,కార్యదర్శి చెడపంగు సాగర్,వి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అమరారపు సైదులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లె వెంకటేశ్వర్లు,బచ్చలకూరి మట్టయ్య,పల్లె దాసు, చార్లెస్,అమరారపు శీను,పల్లె సుధాకర్,తక్కెల నూతన బాబు, నందిపాటి నాగరాజు,మీసాల సైదులు,మీసాల వెంకన్న,దైద నాగేంద్రబాబు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, అమరారపు. వెంకటయ్య,గుండెపంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# డా.మంద జగన్నాధం చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎంఆర్పీఎస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో డా.మంద జగన్నాథం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం పలువురు మాట్లాడుతూ నాలుగు పర్యాయాలుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా ఉండి అరుంధతి బంధు సేవ మండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉద్యమాన్ని నడిపి తరువాత మాదిగ సమాజం మేల్కొనని రోజుల్లో , రిజర్వేషన్లలో సరైన వాటా దక్కడం లేదనే చైతన్యం రాని రోజుల్లో ఉన్నత విద్యావంతుడిగా, వైద్యుడిగా, మేధావిగా, సామాజిక చలనశీలత కలిగిన వ్యక్తిగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి ఎస్సీ వర్గీకరణ జరగాలని మొదట పోరాటాన్ని ప్రారంభించిన నాయకుడు మంద జగన్నాథం. వారు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. వారికి నిజమైన ఘన నివాళులు అర్పించి వారి ఆశయాలు సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,బట్టు రామచంద్రయ్య, నాగారం అంజయ్య , బర్రె జహంగీర్ , దుబ్బ రామకృష్ణ మాదిగ,బండారు రవివర్ధన్, సిర్పంగా శివలింగం, సిర్పంగా సుభాష్,ఆనంపట్ల కృష్ణ ,ఈరపక నర్సింహ,పడిగల ప్రదీప్,బాణోత్ భాస్కర్ నాయక్, ఇటుకల దేవేందర్ మాదిగ,సిల్వర్ రమేష్, నల్ల కృష్ణ ,గ్యార నవీన్, బట్టు మహేందర్,గోపి, శివ,కూరపటి రాజు, సురేష్ ,పెంబర్తి రాజు, కోళ్ల జహంగీర్,నరికడప మధు మాదిగలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం





**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజు చేనేత మరియు పవర్ లూమ్ ( కార్మికులు ) కళాకారుల ఆధ్వర్యంలో చేనేత అభయహస్తం పథకం కింద సంక్షేమ పథకాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి పద్మశాలి చేనేత మరియు పవర్ లూమ్ కళాకారులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ , కొలనుపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవు , మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు , మండల కోశాధికారి అంకం మల్లేశం , మండల కార్యవర్గ సభ్యులు మాదురి యాదగిరి , మాదురి పుండరీకం , పద్మశాలి సంఘం నాయకులు అంకం రాజయ్య , భోగ సత్యనారాయణ , సాంబార్ నవీన్ , వల్లాల బాల నర్సయ్య , బోడ సిద్దు , నోముల శంకర్ , నోముల శేఖర్ , గంజి హనుమంతు , మాదురి లక్ష్మయ్య , గంజి నరేందర్ , గంజి సతీష్ , నల్ల ఆంజనేయులు , మంగళపల్లి జనార్ధన్ , గంజి సుధాకర్ , దుడుగు నాగరాజు , వల్లాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గులు సంస్కృతికి రూపాలు



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 13(తరంగాలు) :** సంక్రాంతి ముగ్గులు తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు రూపాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం జఫర్గడ్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుచూ రంగు రంగుల ముగ్గులు పండుగ వైభవాన్ని పెంచుతాయని, పిండితో ముగ్గులు వేయడం ప్రకృతిపట్ల కృతజ్ఞతా భావాన్ని తెలియజేయడమేనని పేర్కొన్నారు.విజేతలు ముగ్గుల పోటీలలో బజ్జూరి అనుష ప్రథమ బహుమతికి,దాంశెట్టి శ్రావ్యకు, అంచూరి వైశాలికి ద్వితీయ,తృతీయ బహుమతులు దక్కాయి. బెలిదె స్వాతి,పట్టూరి విశాలి,బజ్జూరి వాసవి, చందా దివ్య,పట్టూరి అంకితకన్సోలేషన్ బహుమతులను పొందారు.ఈ కార్యక్రమంలో ముగ్గుల పర్యవేక్షణ కమిటీ సభ్యులు దాంశెట్టి సోమన్న బోనగిరి శ్రవణ్ కుమార్ , గందే సోమయ్య,బెలిదె హరిశంకర్ , బి .నాగరాజు, అంచూరి కమల తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతికి అనవాలమే వాకిల్లలో మహిళలు వేసే భోగి సంక్రాంతి ముగ్గులు







**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం రోజు ఉదయాన్నే మహిళలు వివిధ రకాల ముగ్గులతో వాకిల్లలో వేసారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా వేసే ముగ్గులు మన తెలుగు వారి సంస్కృతి సంప్రదాయానుసారంగా వస్తున్న కళాత్మక ఖండాలనీ ఈ ముగ్గులను రంగురంగులతో పిండితో ముగ్గులు వేయడం పండుగ వైభవాన్ని ప్రకృతి పట్ల ప్రజలకు ఉన్న కృతజ్ఞతలు ఈ ముగ్గుల ద్వారా తెలియపరచటమే అని అన్నారు.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**సూర్యాపేటజిల్లాబ్యూరో, 13(తరంగాలు)** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆందరు హెల్మెట్,సీట్ బెల్ట్ వాడుతు ప్రయాణాలు చేయాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు.

# బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో రూపొందిన 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):** నూతన క్యాలెండర్ ఆవిష్కరణ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లేర్ల గ్రామంలో ఆలేర్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజామాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామా నల్లారెడ్డి, తాజామాజీ వార్డు మెంబర్ సోలిపురం నరసింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంటి పెళ్లి సూరయ్య, లోడి మచ్చగిరి, సాయిని అశోక్, అంబోజు స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి, లోడి నరేష్, మేడి స్వామి, గుండెబోయిన నవీన్, లోడి రాజు, ఎస్కే జావిద్, వస్పరి కిరణ్, కన్నబోయిన మచ్చగిరి, వస్తుపుల నవీన్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# యువత కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారమే

**-జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలి**

**-ఎస్ఐ రాజ్ కుమార్**



**పినపాక ఆర్ సి /తరంగాలు** సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం పినపాక మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోడిపందాలను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా కోడిపందాలు ఆడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, పందెపు రాయుళ్లను ప్రత్యేకమైన ఫోర్స్ తో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, పేకాట నిర్వహకులపై ఇప్పటికే నిఘా పెట్టినట్లు చెప్పారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండలంలో కోడి పందేలు నిర్వహించినా,పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నట్లు చెప్పారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయంలో, పాస్ పోర్టు పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# శబరి ఎక్స్ప్రెస్ లో అన్నదాన సేవ

**-భక్తుల ఆదరణ పొందిన పులిమేడు ఆశ్రమం**



**మిర్యాలగూడ జనవరి 13 (తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలో పులిమేడు ఆశ్రమం ప్రధాన గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప స్వామి దర్శన యాత్రలో భాగంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. శబరి ఎక్స్ప్రెస్ రైలులో అయ్యప్ప మాలధారులు మరియు ప్రయాణికులకు సుమారు 1000 మందికి అల్పాహారం, మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గురు స్వామి దేశపు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా శబరి యాత్ర చేస్తున్నాం. గత పది సంవత్సరాలుగా మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని ఆదర్శంగా తీసుకుని వివిధ పుణ్యక్షేత్రాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రైలులో ప్రయాణం చేసినప్పుడు కూడా ప్రయాణికులకు అల్పాహారం మరియు అన్నప్రసాదం అందిస్తున్నాం. ఈ ఏడాది బిఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో 1000 మందికి సేవలు అందించాం అన్నారు.ఈ కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమ సభ్యులు శాసనసభ్యుడు బిఎల్ఆర్ గ సేవా భావం నుండి ప్రేరణ పొంది ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్, దేశిడి కిషోర్ రెడ్డి, రంగారావు, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాస్, తాళ్ల వెంకట్ రెడ్డి, ఐ మొబైల్ శ్రీనివాస్, మందడి రవీందర్ రెడ్డి, రామారావు, బుల్లెట్ రాజా, శ్యామ్ సుందర్ రెడ్డి, ఓరుగంటి శివ యాదిరెడ్డి, యాదిరెడ్డి, రమేష్ గౌడ్, కొండల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జోహార్లు మంద జగన్నాథం మాదిగజోహార్లు జోహార్లు....



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి13,తరంగాలు** సూర్యాపేట జిల్లా కేంద్రం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి భవన్ జమ్మిగడ్డ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ మంద జగన్నాథం మాదిగ చిత్రపటానికి నివాళులర్పి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.మొదటి నుండీ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి జీవం పోసి, తన ఇంటినే ఎమ్మార్పీఎస్ కార్యాలయంగా మార్చి దండోరా సామాజిక ఉద్యమానికి అండదండగా నిలిచిన పెద్దలు మంద జగన్నాథం మాదిగ మృతి జాతికి తీరని లోటు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు జోహార్లు మంద జగన్నాథం మాదిగ జోహార్లు జోహార్లు.... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ,ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, ఊటుకూరు జానకి రాములు మాదిగ,దున్న శ్యామ్ మాదిగ, బట్టు గోపి మాదిగ, బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, ప్రభాకర్ మాదిగ, సిరిపంగి లింగస్వామి మాదిగ, ములుగురి రాజు మాదిగ సునీల్ మాదిగ, గంట బిక్షపతి మాదిగ,సిరిపంగి నవీన్ మాదిగ, అయోధ్య మాదిగ, చెరుకుపల్లి కిరణ్ మాదిగ కొండేటి గోపి మాదిగ,కోడి రవి మాదిగ, చింత సాంబయ్య మాదిగ, ములకలపల్లి అర్జున్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణంలో ఉప్పుల మన్సూర్ విగ్రహాన్ని పెట్టాలి

**-ప్రభుత్వానికి ఎం సిపిఐ యు విజ్ఞప్తి**



**సూర్యాపేటబ్యూరో, జనవరి13,తరంగాలు**
మోతే మండలం సిరికొండ గ్రామంలో కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ నిలువెత్తు విగ్రహాని కి ఎం సిపిఐ యు సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంపాటి శ్రీను పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.మోతే మండలం సిరికొండ గ్రామంలో కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ 26వ వర్ధంతి సందర్భంగా..ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ మోతే మండలం సిరికొండ గ్రామంలో పుట్టిన కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ సూర్యాపేట నియోజకవర్గానికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు సార్లు మడమతిప్పని ప్రజాప్రతినిధిగా కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ నీతి నిజాయితీకి మారుపేరుగా మాటమీద నిలబడే వ్యక్తిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పైసా కూడా పెట్టని నాయకుడు అని అన్నారు. కామ్రేడ్ ఉప్పుల మన్సూర్. చివరకు సిరికొండ సర్పంచిగా ఎన్నికై తన వృత్తిని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించినటువంటి మహానాయకుడు కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ అని కొనియాడారు.అంతటి నాయకుని విగ్రహాన్ని జిల్లా కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో నెలకొల్పాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తను నివాసం ఉంటున్న ఇంటి స్థలం ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చినటువంటి త్యాగదనుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్ ఆశయాలు తీసుకుని ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేసినటువంటి నాయకుడన్నారు.అంతటి నాయకునికి వారి కుటుంబానికి ఇప్పుడు నిలువు నీడ లేనటువంటి పరిస్థితి ఏర్పడడం దారుణం అన్నారు.చాలామంది నాయకులు వచ్చి పరమార్శించి వెళ్తారే కానీ వారికి తగు న్యాయం చేయలేదని, ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసి ఆదుకోవాలని ఎం సిపిఐ యు విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఎం సిపిఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ నేడు ఏ చిన్న అవకాశం వచ్చినా కోట్లకు పడిగెత్తి నాయకులు ఉన్న ఈ రోజుల్లో కామ్రేడ్ ఉప్పుల మల్సూర్ తను నమ్మిన సిద్ధాంతం కొరకు పాటుపడుతూ తను చివరి వరకు ఆటోలో బస్సులో ప్రయాణిస్తూ ప్రజా కార్యక్రమాలలోపాల్గొంటూ శాసనసభకు ఆటోలోనే పోయి తన వానిని వినిపించిన మహా నాయకుడు కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ నేటి యువత వారి ఆశయాలను తీసుకొని ముందుకు పోవాలని అన్నారు.ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన సిరికొండలో పుట్టి రాష్ట్రవ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రతినిధిగా 30 సంవత్సరాలు ఎన్నికయి నిస్వార్థ జీవితాన్ని అనుభవించిన కామ్రేడు ఉప్పుల మన్సూర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డులో ప్రతిస్తించి వర్ధంతి ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు వారి కుమార్తె సంపంగి కొమరక్క, పార్టీ నాయకులు ఉప్పుల పూలమ్మ, పుష్పలత, సువర్ణ, నవీల వెంకన్న, ఈరి అంజయ్య, బుర్ర కోటయ్య, కాంపాటి జానయ్య, ఉప్పుల నాగయ్య, ఉప్పుల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఆర్థిక విధానాలను దివాలు తీస్తున్న మోడీ

**-ఈరోజు సిపిఎం త్రీ టౌన్ స్టడీ సర్కిల్లో వక్తలు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
భారత ఆర్థిక విధానాలను నరేంద్ర మోడీ దివాళి తీస్తున్నాడని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ రాజకీయ విద్యా విభాగం జిల్లా కన్వీనర్ బండారు రమేష్ ఆరోపించారు.స్థానిక గుమస్తాల సంఘ భవనంలో పత్తిపాక నాగ సులోచన అధ్యక్షతన రూపాయ పతనం ఆర్థిక విధానాలు అనే అంశంపై త్రీ టౌన్ టౌన్ స్టడీ సర్కిల్ జరిగింది ఈ స్టడీ సర్కిల్ లో యర్రా శ్రీకాంత్,బండారు రమేష్ పాల్గొని మాట్లాడుత భారతదేశం మొత్తం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని వారు ఆరోపించారు ఒకపక్క నిరుద్యోగం భారీగా పెరుగుతుందని మరోపక్క నిత్యవసర ధరలు కూడా రోజు రోజుకి భారీగా పెరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే కారణమన్నారు ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి కార్పోరేట్ పెట్టుబడుదారులకి న్యాయం చేస్తూ రాయితీలు మాఫీ చేస్తూ పేద ప్రజలకు విచ్చలవిడిగా భారాలు మోపుతుందని వారు ఈ సందర్భంగా వివరించారు తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టి నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ధరలను నియంత్రణలోకి తీసుకురావాలని ప్రజలపై భారాలు లేకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మోడీ పైన ఉందని వర సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేనిపక్షంలో ప్రజలు తీవ్రసంతృప్తిలో ఉద్యమాల్లోకి వస్తే సిపిఎం పార్టీ నాయకత్వం వహిస్తుందని వారి సందర్భంగా గుర్తు చేశారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ రావు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జేపల్లి శ్రీనివాస్ రావు,డివిజన్ నాయకులు కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు గారు,నాయకులు యర్రా రంజిత్,ఎస్ కే ఇమామ్,బండారు వీరబాబు,శీలం వీరబాబు,ఎస్ కే బాబు, నాయని నరసింహారావు,యర్రా మల్లికార్జున్, ఎస్కే మస్తాన్,కొట్టే అలివేలు,ఎర్ర నగేష్,ఎస్కే కాసిం,సారంగి పాపారావు,కన్యకంటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెంటనే రద్దు చేయాలి




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 13**
స్థానిక తహాశీల్ధారు కార్యాలయం ముందు సంయుక్తా కిసాన్ మోర్చ (ఎస్కేఎం) మహుబుబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ ఆద్వర్యంలో ఇటీవల బిజెపి మోది కేంద్ర ప్రభుత్వ నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లు పత్రాలను ఎస్కే ఎం మహాబుబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటి కన్వీనర్ గుజు దేవెందర్ ఆధ్వర్యంలో బిల్లు పత్రలను భోగి మంటల్లో దగ్దం చేశారు.ఈ కార్యక్రమంలో అర్మక్తవర్గంగా ఏఐయుకేఎస్ జిల్లా అద్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య, ఏఐకేఎస్ జిల్లా అద్యక్షులు గునిగంటి రాజన్న, బియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్నలు వ్యవరించగా వక్తాలుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాదికారి నందగిరి వెంకటేశ్వర్లు ఏఐయుకేఎస్ రాష్ట్ర సహయ కార్యదర్శి చిన్నచంద్రన్న ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు నల్లు సుధాకర్ ఏఐకేఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి మేక వీరన్నలు మాట్లాడుతూ ఇటీవల కేంద్రంలోనీ బిజెపి మోది కేంద్ర ప్రభుత్వ నూతన వ్యవసాయ మార్కెట్ విదాన ముసాయిదా బిల్లు తీసుక వచ్చిందని ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం కార్పేరేట్లకు లాభం చెకుర్చి రైతాంగాన్ని నట్టిట్లో ముంచేవిదంగా ఉందని ఈ బిల్లు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నాటుగా కేంద్రం బహిరాగంగా ప్రకటించి రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చిన హమిలన బుట్టు దాఖలు చేస్తు దొడ్డి దారిన మరో రూపంలో అమలు చేయడానికి ఈ బిల్లు తెస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు పరచనందుకు నిరసనగా గత 50 రోజులుగ అమరణ నిరహరదిక్ష చేస్తున్నా పంజాబ్ కు చెందిన రైతు ఉద్యమ నాయకుడు ధల్లెవాల్ జగత్ సింగ్ ఆరోగ్యం పుర్తిగా క్షీణించిందని వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసు కోని దల్లె వాల్ జగత్ సింగ్ దీక్ష విరమింపచేస్తు రైతుసంఘాలతో చర్చలు నిర్వహించాలని లేనియెడల దేశా వ్యాప్తంగా రైతాంగాన్ని కూడ కట్టి పోరాటాలు ఉదృతం చేస్తామని వారు కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సక్రు,మైల యాకన్న, ఉమా గాని సత్యం, షేక్ తాజా పాషా, చింత వెంకన్న, తోకల వెంకన్న, రామచంద్ర మురళి, దేవబెంగు బిక్షం, భానోత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ భోగి పండుగ ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని బీర్ల ఐలయ్య కోరుకున్నారు.

# ఆలేరులో శ్రీ గోదా లక్ష్మీ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో నెలకొన్న ప్రపంచంలో రెండవ దేవస్థానం అయినటువంటి శ్రీ గోదా లక్ష్మి రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న ఆలేరు శ్రీ గోదా లక్ష్మి రంగనాయక దేవస్థాన ట్రస్ట్ మెంబర్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో ఎలుగల చందర్, బోడపట్ల సిద్దులు,తోట మనోజ్ ,పాశికంటి కృష్ణ ,జల్లి శ్రీకాంత్ ,కొడిమాల ఎలేందర్ , పుప్పాల నవీన్ , కొత్తపల్లి రోహిత్ , చిమ్మి మణికంఠ ,తదితరులు దర్శించుకున్నారు.

# ముగ్గు ద్వారా నిరసన వ్యక్తం చేస్తున్న వృద్ధులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు భోగి పండుగ సందర్భంగా భోగి-సంక్రాంతి ముగ్గుల్లో వృద్ధులు గత ఎలక్షన్స్ లో4000/-ల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న పెంపు ఉసేలేదు. సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి రోజు4000/-ల పెన్షన్ ఎప్పుడు రేవంత్ రెడ్డి అని ముగ్గు వేసి వృద్దులు తమ నిరసనను వ్యక్తం చేశారు.

# మృతుడు శ్రీను కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన దేవనబోయిన శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వపరంగా గాని, పార్టీ పరంగా గాని మా సహాయ, సహకారాలు ఎప్పుడూ మీ కుటుంబానికి ఉంటాయని మీరు ధైర్యంగా ఉండాలని భరోసనిచ్చి 15000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత










**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి బట్టి**

**-యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం**

**-ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ.66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్.ఎల్.బి.సి.నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ...తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు.మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకోబోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు.గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల ఆరోగ్యశ్రీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు.జనవరి 26 నుంచి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని,ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ...2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు.సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరధుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు.ఖమ్మం,నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని,54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు.నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక,వ్యవసాయ,రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు.డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు.గత పాలకులు కాళేశ్వరం,పాలమూరు రంగారెడ్డి,సీతారామ,మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు.పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు.భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని,సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు.రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని,ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు.రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని,పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు.రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు.జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలు వస్తాయని అన్నారు.మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్,భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని,వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.కరువు వచ్చినా కూడా ఖమ్మం జిల్లా పచ్చదనంగా ఉండేందుకు సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి కావాలని,తనను ఏ పార్టీ పిలిచినా కూడా ప్రాజెక్టు కోసం మాత్రమే మాట్లాడానని అన్నారు.భారీ మెజార్టీ లతో ప్రజలు తమను గెలిపించు కున్నందుకు ఖమ్మంలో సీతారామ పూర్తి కావాలని,భద్రాద్రి దేవాలయానికి రైల్వే రావాలని,కొత్తగూడెంలో విమానాశ్రయం,సాగునీటి ప్రాజెక్టుల పూర్తి,జాతీయ రహదారి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించు కుంటామని అన్నారు.సాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయగానే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని,రాజీవ్ లిఫ్ట్ కెనాల్ మంజూరు చేసినందుకు సీఎం సంబంధిత మంత్రులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేయగలిగితే ఈ సంవత్సరం లక్షన్నర ఎకరాల ఆయకట్టు ఆగస్టు 15 లోగా సాగులోకి వస్తుందని,దీనికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.మంచుకొండ ఎత్తిపోతల పథకం నాగార్జున సాగర్ రెండవ పంట నీళ్లు విడుదల కాకముందే ఉగాది నాటికి పూర్తి చేయించి ఉత్తమ్ కుమార్ రెడ్డి చే ప్రారంభించేలా చేస్తానని అన్నారు.20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని,రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని,ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ద ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్చిన్నం చేసినప్పటికీ,గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని,రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజలకు సాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టులపై గత పాలకులకు పట్టులేదని,ఇందిరమ్మ రాజ్యంలో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని,అందులో భాగంగా ఇక్కడి పొలాలకు సాగు నీటి సరఫరా కోసం మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ...4 చక్కని పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయబోతుందని,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఖమ్మం అర్బన్,రఘునాధపాలెం మండలాల్లో సాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు.కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ.. .తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు నీటి సరఫరా చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంచుకోండ ఎత్తిపోతల పథకం చేపట్టారని అన్నారు.ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సుప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిందని,త్వరలోనే రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేయబోతుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి,అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ,ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మెల్విన్ జోన్స్ ఆశయాలను సాధిస్తాం

**-జయంతి వేడుకల్లో లైన్స్ లీడర్స్**

**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 13(తరంగాలు)**
మెల్విన్ జోన్స్ 146 జయంతి సందర్భంగా స్థానిక లేబర్ అడ్డ వద్ద కూలీలకు, కార్మికులకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక రంగాచార్యులు, రంగ నాయకమ్మ కంటి ఆసుపత్రిలో సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా లైన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎనగడ్ల లింగయ్య, జూలకంటి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో 14 లక్షల సభ్యత్వం కలిగి ఉన్న లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాల చేస్తుందని చెప్పారు. దేశంలో 2 లక్షల మంది సభ్యత్వంతో 6 వేల క్లబ్ లతో అనేక సేవా కార్యక్రమంలో చేస్తున్నట్టు తెలిపారు. పేదలకు అన్నదానం ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్, పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ, వృద్ధాశ్రమంలో పేద వృద్ధులకు అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించి



ఎంతో మంది పేదలను ఆదుకుంటున్నట్టు తెలిపారు. లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో వేలాదిమంది పేదలకు కంటి ఆపరేషన్ నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా క్లబ్ పనిచేస్తుందని ముఖ్యంగా జోన్స్ ఆశలను సాధిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ మెయిన్ క్లబ్ కోశాధికారి బి ఎం నాయుడు, కంటి ఆసుపత్రి కార్యదర్శి ముక్కుపాటి వెంకటేశ్వరరావు, జె.రాజు, సభ్యులు పాశం రవీందర్ రెడ్డి, అనంతరెడ్డి, గుండ రామారావు, పాశం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లవ్లీ లివింగ్ గ్రూప్ ఇన్ఫ్రా డెవలపర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం**
జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో "లవ్లీ లివింగ్ గ్రూప్ & ఇన్ఫ్రా డెవలపర్స్" ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎస్.సంపత్ గౌడ్, సభ్యులు కె. కరుణాకర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, విజయ్ కుమార్, బాపిరెడ్డి, డిఆర్కె మూర్తి, సతీష్ చక్రవర్తి, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి**



**నల్లబెల్లి,జనవరి 13, తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట్ గ్రామం లో. బి ఆర్ ఎస్. పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ క్రీ. శే.చెన్న మల్ల నర్సయ్య జ్ఞాపకార్థ నిర్వహించిన



డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడల పోటీలల్లో పాల్గొన్న. బి ఆర్ ఎస్.మండల పార్టీ అధ్యక్షుడు Dr. బాణోతు సారంగపాణి. వారు మాట్లాడుతూ యువత జాతీయ క్రీడలలో పాల్గొనే స్థాయికి ఎదగాలని అభినందించారు ఈ కార్యక్రమంలో. శత వాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్న మల్ల చైతన్య , మాజి ఎంపీటీసీ గుండాల రాజ కొమురయ్య , మాజి సర్పంచ్ మోర్తాల రామ రావు , యూత్ అధ్యక్షుడు మట్నేని చంద్ర శేఖర్ , మొట్టే గణేష్ , అల్ల పురపు అనిల్ , పెరమండ్ల సురేష్ , తిప్పా రపు దయాకర్ లో పాటు డివిజన్ పరిధిలోని కబడ్డీ క్రీడ కారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున క్రీడలలో పాల్గొన్నారు.

# హౌసింగ్ కార్పొరేషన్ అధికారి సొంత గ్రామంలో ఘనంగా సన్మానం



**కేసముద్రం,జనవరి 13, (తరంగాలు)** తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందిన తర్వాత తన కేసముద్రం మండలంలోని స్వగ్రామమైన తౌర్య తండ గ్రామ పంచాయతీకి మొదటిసారిగా విచ్చేసిన గౌరవ శ్రీ ముడావత్ చైతన్య కుమార్ ని మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఇందిరమ్మ ఇళ్ళ పథకం ఒకటి అని, ఈ పథకంలో నీరు పేదలైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని ఇందిరమ్మ కమిటీలకు సూచించడం జరిగింది. అలాగే ఇంటి నిర్మాణానికి నాలుగు విడతలలో ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చేప్పారు. అలాగే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత వహించాలనే కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, తౌర్య తండ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు రాము, భూక్య రామ్ తండ గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్, మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్ట గడుపుల యాకూబ్, మహమూద్ పట్నం రేషన్ డీలర్ కీసర రమాదేవి, రమారపు శ్రీవారి, మాజీ ఎంపీటీసీ ముంజల శ్రీనివాస్, భూక్య నెహ్రూ, మాజీ వార్డు సభ్యులు వాంకుడోతు రాంధన్, తండ ముఖ్య నాయకులు వాంకుడోతు వెంకన్న, వీరన్న, ముడావత్ భద్రు, రేద్య , రాంచంద్రు , హరికృష్ణ, బాలకృష్ణ, ఎశబోయిన శ్రీనివాస్, ఎలిజాల యాకయ్య, లింగయ్య, నర్సయ్య, వెంకన్న, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గీతా లక్ష్మీ నారాయణ మహిళా సంఘానికి 5లక్షల రూపాయల విరాళం

**పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ- గీత దంపతులు**

**వరంగల్, జనవరి 13, తరంగాలు:** వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని గీత. లక్ష్మీనారాయణ మహిళా పరపతి సంఘంలోని మహిళల పరిపుష్టత, సాధికారత కోసం, తన సేవాకార్యక్రమాలతో గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్



బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ- గీతమ్మ దంపతులు 5లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ గ్రామ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం ఈ విరాళం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గీత లక్ష్మీనారాయణ మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలు కర్ణకంటి రజిత, కోశాధికారి కత్తి హేమలత, సంఘ గౌరవ సలహాదారులు కోల శోభ, కక్కెర్ల సుజాత, సభ్యురాళ్లు కోల నిర్మల, వీరగొని హేమలత, కోల రజని, వీరగొని భవాని, మహ్మద్ యాకూబీ, ముల్క స్రవంతి, వీరాటి శ్రీలత పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 13,(తరంగాలు):** మండల కేంద్రంలోని కీర్తిశేషులు బజ్జూరి అశోక్ (సెట్) జ్ఞాపకార్థం వారి కుమారుడు బజ్జూరి మణి కాంత్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య క్రీడా ఉత్సవాలను ప్రారంభించేందుకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి క్రీడాకారులతో సమావేశమై వారితో ముచ్చటించారు. ఉత్సవాలను ప్రారంభిస్తూ క్రీడా జ్యోతి వెలిగించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ క్రీడాల ప్రాముఖ్యత గురించి వివరించారు. క్రీడలు మన శారీరక ఆరోగ్య కాదు, మానసిక శక్తిని కూడా పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సహనం, సామూహిక సమన్వయం వంటి విలువలను నేర్చుకోవచ్చని చెప్పారు.క్రీడా ఉత్సవాలు యువతలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని, గ్రామీణ స్థాయిలోనూ క్రీడా సౌకర్యాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నదని వివరించారు.ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్రం తరపున



జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువ క్రీడాకారులకు పిలుపునిస్తూ, క్రీడలను మనుగడగా తీసుకొని కృషి చేయాలని, విజయాల కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఉన్న



ప్రతిస్పర్థలను అధిగమించే శక్తి ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధం సంఘ నాయకులు, , క్రీడా ప్రేమికులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.

# భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

**-రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 13,తరంగాలు** భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు కుల,మతాలకు అతీతంగా సమస్త రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు ఇది రైతునామ సంవత్సరమని రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పడానికి యావత్ భారత దేశంలోనే తెలంగాణా రైతాంగం కనీవినీ ఎరుగని రీతిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దం పడుతుందన్నారు రాష్ట్రాన్ని



సస్యశ్యామలం చేసేందుకు గాను గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్ ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు గాను బృహత్ ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు అభివృద్ధికి విద్యనే తొలిమెట్టు అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు నెలకొల్పుతున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏక కాలంలో 40%డైట్ చార్జీలు,200% కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారుఅంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతిగృహాలలో ఉంటూ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం అన్నం వడ్డించ బోతున్నట్లు ఆయన తెలిపారు అంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు పౌర సరఫరాల శాఖలో తెచ్చిన అనేక సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చాయని, గడిచిన దశాబ్దాకాలంగా బ్రష్టు పట్టిపోయిన నీటిపారుదల రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారు ఇదంతా రాష్ట్ర సర్వోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అని ఇందులో రాష్ట్ర ప్రజలు భాగస్వామ్యం అయి ఇతోధికంగా తోడ్పాటునందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు





**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**తరంగాలు ఆర్సి / నల్గొండ.డిసెంబర్ 13.** రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి పండగ పరమార్ధమనిలి గుర్తు చేసిన మంత్రి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న





తరుణంలో.. ప్రజలంతా స్వేచ్ఛా సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సంక్రాంతి పండగ తెలంగాణ బిడ్డల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసాదించాలని ఆకాంక్షించిన మంత్రి. ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడిగా ఉప్పునూతల రమేష్ నియామకం



**కేసముద్రం, జనవరి 13, (తరంగాలు)**
తెలంగాణా రాష్ట్ర బిజెపి పార్టీ పదవుల ఎన్నికలలో బాగంగా ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మినారాయణ అద్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని మండల అద్యక్షులను జిల్లా ఎన్నికల అధికారి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యాలయం నిర్వహించారు.అందులో భాగంగా కేసముద్రం గ్రామానికి చెందిన ఉప్పునూతల రమేష్‌ను కేసముద్రం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియమించారు.అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యుడు పాదిల నరింహ రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని,కష్టపడి పనిచేసే సామాన్యులకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిష్కళంకమైన పాలనకు ఆకర్షితుడై 2019 లో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, సభ్యత్వ నమోదులో అగ్రగామిగా నిలిచి,ప్రాధమిక సభ్యుని నుండి క్రియాశీల సభ్యత్వాన్ని స్వీకరించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చసేందుకు కృషి చేస్తున్నందున జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం నన్ను మండల అధ్యక్షుడిగా నియమించిందన్నారు. పార్టీ కోసం నిరంతరం నిస్వార్థంగా పనిచేసే అవకాశాన్ని కల్పించిందని బిజెపి మండల అధ్యక్షుడిగా నియమిచినందుకు పార్టి శ్రేణులదరికి ,తనను నియమించడంలో తనకు మద్దతు ఇచ్చిన రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం మరియు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మరియు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆద్వర్యంలో ప్రజాసంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ వికసిత్ భారత్ 2047 నిర్మాణలో భాగస్వామిని అవుతానని,నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటంచేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.

# ఆత్మకూరు జెడ్పిటిసి రేసులో కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

**-సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**




**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సొంత మండలమైన ఆత్మకూరు(ఎం) జెడ్పిటిసి బరిలో ఉంటాడని గౌడ సామాజిక వర్గం బలంగా ఉన్న మండలం కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వాదం బలంగా ముందుకు తీసుకువెళ్లాలని గౌడ సామాజిక ప్రజలు తెలిపినారు. వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్(పరిటాల) గత ఆరు సంవత్సరాల నుంచి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అభివృద్ధి కోసం ప్రతి మండల కేంద్రంలో ఈ తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను మండల కేంద్రంలలో ఏర్పాటు చేయాలని గౌడుల యొక్క ఆత్మాభిమానాన్ని దెబ్బ తినకుండా వారి యొక్క ఆశయ సాధన కోసం పోరాటం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా హెడ్ కోటర్ లో ధర్మ బిక్షం యొక్క విగ్రహం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి అణిచివేయబడ్డ గౌడ సోదరుల యొక్క ఆశయాలను సాధించడమే లక్ష్యంగా బీసీ నినాదం బలంగా వినిపించాలని లక్ష్యంతో బరిలోకి దింపాలని గౌడ సోదరులు ఆత్మకూరు(ఎం)మండలం వివిధ గ్రామాల ప్రజలు గౌడ సోదరులు ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని ఒక సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ముందుకు సాగుతున్న కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల )ను జడ్పిటిసిగా ఆత్మకూరు(ఎం)మండలం నుంచి కావాలని కోరుకుంటున్నారు.వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) అన్ని రాజకీయ పార్టీల యొక్క అండదండలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికీ సొంత ఖర్చులతో వివిధ మండలాలలో సర్దార్ సర్వాయి పాపన్న నాలుగు విగ్రహాలను ఏర్పాటు చేసినారు. భువనగిరి హెడ్ కోటర్ మోత్కూరు యాదగిరిగుట్టలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను డొనేట్ చేసినారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.




# ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 13 (తరంగాలు)**
మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జిల్లా ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి పండుగ.భోగి మంటలను ప్రారంభించి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య, కార్యదర్శి ఆకుల శంబయ్య, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఉపాద్యాక్షులు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ ర్రెడ్డి దాసరి ప్రసాద్ కల్లెం వెంకట రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంకరి పరంధామయ్య, సాధు మహిపాల్ రెడ్డి కాపరబోయిన శ్రీనివాస్, టి. లక్ష్మయ్య, కనకయ్య, తప్పెట్ల వెంకన్న, సుంకరి వెంకటేశ్వర్లు, మార్కండేయులు, జంగం రవి, ముల్లంగి వెంకట్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 13 (తరంగాలు)**
జిల్లా కేంద్రంలో 29 వార్డు మందుల బజార్లో మందుల యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికిప్రథమ బహుమతి కింద పప్పు కుక్కర్ ను ద్వితీయ బహుమతి కింద,చిన్న పప్పు కుక్కర్ నుతృతీయ బహుమతి కింద అట్ల పెంకను బహుమతుల ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆరెంద్ర వెంకటేశ్వర్లు టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాస్ యూట్యూబ్ స్టార్ ఆటో అంజి కుల సంఘం నాయకులు వాడపల్లి నాగేశ్వరరావు వల్లెపు బాలకృష్ణ యార్వ సత్యం యూత్ నాయకులు పెంద్ర కుమార్ వల్లెపు శ్రీను సరికొండ సాయి పెంద్ర అజయ్ వాడపల్లి సాయి పెంద్ర అజయ్ కుమార్ పెంద్ర ఎల్లయ్య, పెంద్ర సంతోష్, పెంద్ర విజయ్, వివిధ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# భోగి పండుగ శుభాకాంక్షలు ...

**పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**





**పాలేరు ఆర్సీ,13 జనవరి (తరంగాలు):**
తెలంగాణ రాష్ట్రరెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి. తెలంగాణ రాష్ట్ర,పాలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర మంత్రి .భోగి పండుగ. శుభాకాంక్షలు తెలిపారు.ఈ భోగి పండుగ ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించాలని కూసుమంచి గణపేశ్వారాలయం శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# వైభవంగా గోదేవి కళ్యాణం



**కేసముద్రం, జనవరి 13, (తరంగాలు)**
కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలలో చివరి పాశురాన్ని అర్చకులు శ్రీమాన్ వినయ్ మిశ్రా మరియు హరిస్వామి ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణోత్సవము వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ ఉత్సవాల కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు,వద్దిరాజు దేవేందర్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు వోలం మురళి,కార్యదర్శి బచ్చు పరమేశ్వర్ రావు,కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ,శ్రీరాం సంతోష్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో యువకుడు మృతి





**తరంగాలు ఆర్సి / నల్గొండ. డిసెంబర్ 13.**
ఈరోజు ఉదయం 11:00 గంటలకు గుణ గంటి లక్ష్మయ్య పెద్ద కొడుకు గుణ గంటి ప్రవీణ్ వయస్సు 23 సంవత్సరాలు నివాసము బి టి ఎస్ నల్లగొండ అను అతను సుమారు 20 రోజుల క్రితం కొత్తగా రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బైక్ -650 కొనుగోలు చేశాడు. ఆ బైక్ నుండి తన మేనమామ ఇంటికి వెళ్ళాడు. పండుగ సందర్భంగా మేనమామతో కాసేపు కబుర్లు మాట్లాడుకుంటూ తర్వాత బయలుదేరారు తన మేనమామ ఇంటి నుండి ఒకటి ఒకటిన్నర టైంలో బయలుదేరాడు సుమారు 1:30 గంటలకు బి టి ఎస్ లో ఉన్న ఇంటికి వెళ్ళుచుండగా న్యూ వీటి కాలనీ లో తన బుల్లెట్ బండి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టి బండి పై నుండి ఎగిరి రోడ్డు పక్కన ఉన్న గట్టి నేలపై క్రింద పడగా గుణగంటి ప్రవీణ్ తలకు బలమైన గాయమై తల పగిలి నోటిలోని పండ్లు ఊడి అక్కడికక్కడే చనిపోయినాడు పరిశోధన అధికారి R.నాగరాజు ఎస్ఐ నల్గొండ టూ టౌన్

# ఫిబ్రవరి 7 తారీఖున వెయ్యి గొంతులు లక్ష డబ్బులు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 13 (తరంగాలు)**
ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం జనవరి 17న మహబూబాబాద్ లో జరిగే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మల్యాల గ్రామంలోని మాదిగ కులపెద్దలు యువత డప్పు కళాకారులతో సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ 17 వ తారీకున మహబూబాబాద్ లో జరిగే మాదిగల సన్నాహక సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. తప్పేట్ల వెంకన్న తప్పెట్ల గిరిబాబు గ్రామ కుల పెద్దల అధ్యక్షతన సమావేశం జరిగింది కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బందెల కిరణ్, బందెల విక్రం కందిపాటి భిక్షపతి మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకుల పెదమాముల అంజిబాబు మాదిగ గ్రామంలోని కుల పెద్దలు యువత బంధు నగేష్ మరికంటి వెంకన్న బందేల రాములు తప్పెట్ల రాజు తప్పెట్ల పవన్ నందల మధు బందల వేణు సిరిపురం బన్నీ తప్పెట్ల శరత్ తప్పెట్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**-కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్చరిక**



**కేసముద్రం,జనవరి 13, (తరంగాలు)**
చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపతంగులు ఎగురవేస్తారని దానిని దృష్టిలో ఉంచుకొని కొందరు చైనా మాంజాను ఉపయోగించడం వల్ల అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.అక్రమంగా చైనామంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

# కృషి,పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చ





**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్**
**-మానసిక,శారీరక దృఢత్వానికి క్రీడలు చాలా అవసరం**
**-జిల్లా ఎస్పి రామ్నాథ్ కేకన్**
**-ముగిసిన మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి క్రీడలు**



**కేసముద్రం,జనవరి 13, (తరంగాలు)**
గత శనివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా వేం చెన్న కృష్ణారెడ్డి,వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం ప్రారంభించిన రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ క్రీడా పోటీలు నేటితో ముగిసాయి. గెలుపొందిన అండర్ - 17 బాల బాలికల,సీనియర్ బాల బాలికలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి బహుమతి అందజేత కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా డోర్నకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ విచ్చేసినారు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారణ ఉద్దేశిస్తూ ఎస్పీ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు శరీరానికి దృఢత్వాన్ని శక్తిని, మనోవికాసాన్ని కలిగిస్తాయి. క్రీడలతోపాటు విద్యని కూడా పట్టుదలతో చదవాలని వారు సూచించారు. నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యల వరకు తొంగిచూస్తున్నారని అది సరైన పద్ధతి కాదని ఎలాంటి కష్టం వచ్చినా మనిషి దృఢంగా నిశ్చయంగా ఉండే విధంగా క్రీడలు తోడ్పడతాయని అన్నారు.నేటి టెక్నాలజీ ప్రపంచంలో సెల్ ఫోన్లు ముఖ్యమే కానీ వాటిని పరిమితిగా వాడాలని చిన్న చిన్న విషయాలకు సంఘటనలకు కృంగిపోవద్దని క్రీడాకారులను కోరారు. ఓటమి రేపటి గెలుపు పునాది అని రేపటి విజయం కోసం గట్టిగా కృషి చేయాలని తల్లిదండ్రుల ఆశయాలను తీరుస్తూ మీ యొక్క దిశను మీరే ఒకరిపై ఆధారపడకుండా మీరే నిర్దేశించుకోవాలని క్రీడాకారులతో అన్నారు.అనంతరం డోర్నకల్ శాసనసభ్యులు మాట్లాడుతూ వారు చదువుకుంటున్న రోజులలోని పలు విషయాలను క్రీడాకారులతో పంచుకున్నారు.నాటి చదువులకు నేటి చదువులకు చాలా వ్యత్యాసం ఉన్నదని,ఆ రోజుల్లో సరైన వనరులు, వసతులు లేక కిరోసిన్ దీపం దగ్గర కూర్చుని చదువుకొని ఎన్ని కష్టాలు,ఒడిదుడుకులు వచ్చినా అనుకున్నది సాధించేధాక పోరాడి ఈరోజు మీ




ముందు ఇలా నిలబడగలిగానని అన్నారు.మీరు కూడా విద్యతోపాటు, క్రీడలు, ఆటపాటలు ఆడుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. నేటి మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధితో పాటు క్రీడల అభివృద్ధిని కూడా వారు ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఈరోజు వివిధ జిల్లాలలో క్రీడాకారులకు 10 రకాల ఆటలు ఆడుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నారని విద్యార్థులు కిరాకారులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. మీరు లక్ష్యాలను నిర్దేశించుకుని అనుకున్న రంగంలో కష్టపడి ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలు చేరవచ్చునని తెలిపారు.అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మోడ్రన్ కబడ్డీ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసినారు.

**బహుమతి ప్రధానోత్సవం**

అండర్ -17 బాలికలు
మొదటి బహుమతి సూర్యాపేట,రెండవ బహుమతి నల్గొండ,
మూడో బహుమతి జగిత్యాల్, నాలుగో బహుమతి జనగాం,
అండర్ -17 బాలురు
మొదటి బహుమతి హైదరాబాద్,
రెండో బహుమతి నల్గొండ,
మూడో బహుమతి మహబూబాబాద్,
నాలుగో బహుమతి మెదక్,
సీనియర్ బాలికల విభాగంలో...
మొదటి బహుమతి జి సి పి ఈ దోమలగూడ హైదరాబాద్,
రెండో బహుమతి జనగాం,
మూడో బహుమతి మహబూబాబాద్,
సీనియర్ బాలురు విభాగంలో...
మొదటి బహుమతి నల్గొండ,
రెండవ బహుమతి జి సి పిఈ దోమలగూడ హైదరాబాద్,
మూడవ బహుమతి మహబూబాబాద్ జట్లకు ట్రోఫీలు అందజేయడం జరిగింది.ఈ మోడ్రన్ కబడ్డీ ఫౌండర్ కుంభం రామ్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,చౌడావరపు రామ్మోహన్, మాజీ పిసిసి సభ్యుడు దస్రు నాయక్, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,బండారి వెంకన్న, బండారు దయాకర్, రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్లు ఓలం రమేష్, వసంతరావు, అయూబ్ ఖాన్, యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి,రమేష్,బాలు చౌహన్, వేం వాసుదేవరెడ్డి జిల్లా నెట్ బాల్ అధ్యక్షుడు,పెద్దగాని అయిలు మల్లు ఏఎంసి వైస్ చైర్మన్, బండారు నరేందర్ కల్వల హెచ్ఎం,దామర కొండ ప్రవీణ్, బలిశెట్టి వెంకటేష్, పోలేపాక నాగరాజు, రాంబాబు, పందుల సారయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే పై వచ్చిన ఆరోపణలు తప్పు

**మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్**



**నర్సింహులపేట,జనవరి 13(తరంగాలు):**
డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పై వచ్చిన ఆరోప ణలపై తీవ్రంగా ఖండించడం జరిగింది. నర్సింహుల పేట మండ ల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ . సోషల్ మీడియా మాధ్య మాలలో అసత్య ప్రచా రాలకు పాల్పడుతున్న కొందరు గిరిజన ఎమ్మెల్యే అయిన డాక్టర్ రామచంద్రనాయక్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన అన్నారు. డోర్నకల్ అభివృద్ధిగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరి కార్యకర్తను పరామర్శిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపగడపకు చేరాలని ఎమ్మెల్యే పాటుపడుతున్నారని అన్నారు. అధిష్టానంలో తనకంటూ ఒక గుర్తింపు స్థానం తెచ్చుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే పై బురద జల్లితే ఊరుకోమని లేదని దీటుగా హెచ్చరించారు. దీన్ని ఓరవలేక కొందరు వారిపై భూ కబ్జా కు పాల్పడ్డారని తప్పుడు ప్రచారం మానుకోవాలి ఎమ్మెల్యే పై ఇష్టం వచ్చినట్టు అనటం సబబు కాదని వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని లేకపోతే రానున్న రోజుల వారికి బుద్ధి చెప్పే పరిస్థితులు దాపరిస్తాయని మండిపడ్డారు.

# ఘనంగా శ్రీ గోదా రంగ నాయకస్వామి కళ్యాణ మహోత్సవం





**నర్సింహుల పేట, జనవరి 13 (తరంగాలు ):**
బోగి పండుగ పర్వదినం సందర్భంగా సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో “ శ్రీ గోదా రంగనాయక స్వామి “ వారి కల్యాణంను సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కుమార చార్యులు , శివకృష్ణ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కల్యాణ మహోత్సవం లో విశ్వక్ సేన ఆరాధన, పుణ్యాహావచనం , మాంగల్య ధారణ ను వేదమంత్రంల మధ్య కల్యాణంను నిర్వహించడం జరిగింది.ఈ కల్యాణం లో మంచినీళ్ల రవీందర్ రెడ్డి రజిత దంపతులు మరియు తాడబొయిన వెంకన్న లు స్వామి , అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు కిషోర్ కుమార్, యాకూబ్ రెడ్డి , శేషుకుమార్ , ప్రేమ్ కుమార్, ప్రభాకర్ భక్తులు మరియు గ్రామస్థులు కొండబత్తిని జగదీశ్వర్, మంచినీళ్ల మల్లారెడ్డి , ఇమ్మడి మహేష్ , బొల్లం మోహన్ రావు , వణుకురి వెంకటనర్సయ్య , కొత్త శ్రీనివాస్ రెడ్డి, తాడబొయిన వెంకన్న , కొత్త శ్రీనివాస్ రెడ్డి , చౌడవరపు శ్రీనివాసు , విక్రమ్ , ప్రవీణ్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పై తిరగబడ్డ దుబ్బ తండవాసులు..

**పాలేరు ఆర్సీ.13జనవరి(తరంగాలు).**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసం పై జనం తిరుగుబాటు.అర్హులకు కాకుండా అనర్హులకు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు ఇచ్చారని ఆరోపణ.

నచ్చచెప్పినా వినిపించుకోకుండా మంత్రితో వాగ్వాదానికి దిగిన గిరిజన మహిళలు. సహనం కోల్పోయి గిరిజనులు, స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.కవరేజ్ కోసం వచ్చిన మీడియాను వీడియోలు తీయకుండా బెదిరించిన పోలీసులు.మొన్న ఆచార్లగూడెం, నేడు దుబ్బ తండా,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో కాంగ్రెస్ నేతల మోసంపై మంత్రిని నిలదీసిన గిరిజనులు.భోగి రోజున బోగస్ పంపకాలుమంత్రి పొంగులేటికి ఎదురు తిరిగిన డబల్ బెడ్ రూమ్ గిరిజన లబ్ధిదారులు.గతంలో అర్హులుగా గుర్తించిన లిస్టును తారుమారు చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రిని చుట్టుముట్టి కదలకుండా నిలదీసి ప్రశ్నించిన లంబాడ మహిళలు కూసుమంచి మండలం దుబ్బుతండాలో కాంగ్రెస్ లోకల్ నాయకులు నిర్వాకం.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని దుబ్బ తండా గ్రామంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబ్బల్ బెడ్ రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా మార్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకుల చెప్పిన కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని నిరసన ,ఏర్పాటు చేసిన సభలో పాల్గొనకుండానే వెనుతిరిగిన మంత్రి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి



# కోడి పందెంరాయుళ్లకు పోలీస్ కౌన్సిలింగ్

**-వియం.బంజర ఎస్సై వెంకటేష్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

వియం.బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని వియం.బంజారా ఎస్సై వేంకటేశ్ అన్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నిర్వహించేందుకు వాహనాలలో పందెం కోళ్ళను తీసుకెళ్తున్న పందెం రాయుళ్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.వాహనాల తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించి తనిఖీలో పందెం కోళ్లను వాహనాలలో తరలిస్తున్న వారిని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఎక్కడ కూడా పందాలు నిర్వహించరాదని,నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో టాస్క్ ఫోర్స్,స్థానిక పోలీసు బృందాలు డోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వియం.బంజారా పరిధిలోని ముత్తగూడెం, కుప్పెనకునట్ల, కారాయిగూడెం,సత్తుపల్లి పరిధిలోని గంగారం, సాదాశివపేట, కిష్టారం, సిద్ధిరాం, తుంబూరూ,వేంసూరు పరిధిలోని కందుకూరు, బీమవరం, దిద్దుపూడి ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.

# మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి నియామకం



**మహేశ్వరం 13జనవరి(తరంగాలు).**

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి, జిల్లెలగూడ అధ్యక్షులుగా తులసి ముఖేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ముత్తంగి కరుణానిధి, కోడూరు సోమేశ్వర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ కార్పొరేషన్ అధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రాబోయే రోజుల్లో మీర్పేట్ లో అధికారం దిశగా పార్టీని తీసుకెళ్తానని తెలుపుతూ తన నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నా రాజకీయ గురువు తల్లోజు ఆచారి, రంగారెడ్డి జిల్లా రథసారధి బొక్క నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్, మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు పాపయ్య గౌడ్, మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షులు పెంద్యాల నరసింహ, కార్పొరేటర్లకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, సీనియర్ నాయకుల ఆశీస్సులతో వారి సలహా సూచనలతో ముందుకెళుతూ భారతీయ జనతా పార్టీని రాబోయే రోజుల్లో మీర్పేట్ లో అధికార దిశగా తీసుకువెళ్తానని భిక్షపతి చారి తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

**-కష్టసుఖాలలో తోడుంటాము**

**-ఎంపి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు**



**నారాయణఖేడ్, 13జనవరి(తరంగాలు).**

నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా, కష్ట సుఖాలలో మేము చివరివరకు తోడుంటామని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్,ఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలు అన్నారు.ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తండ్రి కి"శే శివరావు షెట్కార్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద ఏర్పాటు చేసిన సర్వధర్మ సమ్మేళనం సభలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డిలు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ సర్వతోముఖాభివృద్ధికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు అప్పారా వుషెట్కార్, శివరావుషెట్కార్, కిష్టారెడ్డిలు ఎనలేని కృషి చేశారన్నారు.వారు చూపిన సన్మార్గంలో, అడుగుజాడల్లో నడుస్తూ కాం గ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు.శివరావుషెట్కార్ దేశ స్వాతంత్ర్యం కోసం,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాడినట్లు గుర్తు చేశారు.మేమిద్దరం జతగా కలిసి ఖేడ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, కర్ణాటకలోని బాల్కీ హీరేమఠం పీఠాధిపతి మహాలింగ పట్ట దేవరు,ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్,సంగీత జిత్తు షెట్కార్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్,టీపీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్, శంకరయ్యస్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ యువనేత సాగర్ షెట్కార్,శివరావు షెట్కార్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, అప్పారావు షెట్కార్,జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల్లో కష్టాలన్నీ దగ్ధం



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 13 (తరంగాలు)**

మహబూబాబాద్ 27 వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ మాట్లాడుతూ భోగి మకర సంక్రాంతి కను మ శుభాకాంక్షలు కష్టాలు సమస్యలన్నీ ఈభోగీ మంటల్లో ధగ్ధమై మీ జీవితాల్లో సరికొత్త వెలుగులు సిరిసంపదలుతో ఎల్లప్పుడు సంతోషాలతో కలకల్లాడాలని మీ కుటుంబ సభ్యులందరూ సంక్రాంతి సంబరాలతో సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాను

# ధరణి రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ క్యాలెండర్ ఆవిష్కరించిన గంట సంజీవరెడ్డి




**కేసముద్రం, జనవరి 13, ( తరంగాలు)**

కేసముద్రం మండలంలో ధరణి రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ క్యాలెండర్ ఆవిష్కరణ కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తరాల వీరేష్ యాదవ్, ఎల్లా గౌడ్, బాలకృష్ణారెడ్డి, జూకంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం లో ఎస్సై దంపతులు



**తరంగాలు జనవరి 13 చెన్నారావుపేట**

చెన్నారావుపేటమండలంలోని లింగగిరి గ్రామంలోఎస్సై రాజేష్ రెడ్డి-స్రుజన నూతన దంపతులు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గోదాదేవి కళ్యాణం పాల్గొన్నారు వారితో పాటు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ పతంగులు ఎగురవేసే సమయంలో యువత పిల్లలు వారి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు గాలిపటాలకు చైనా మాంజాను వాడొద్దని సూచించారు అలాగే శ్రీలక్ష్మిచెన్నకేశవ ఆలయ చుట్టూపక్కల గాని మద్యంసేవించి భక్తులకు ఇబ్బంది కలిగించిన గాని రోడ్డు మీద వాహనాలు నిలపరాదని పార్కింగ్ ప్లేస్ లోనే నిలుపుకోవాలని లేనిచో చట్టరీత్యమైన చర్యలు తీసుకోబడును

# భోగి మంటలు వెలిగించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 13(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిలయం ముందు భోగి మంటలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ భోగి మంటల ద్వారా కష్టాలు నష్టాలు వెళ్లిపోయి భోగభాగ్యాలు కలగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు కోరుకున్నారు. ఈ భోగి మంటలు కార్యక్రమంలో యాదగిరిగుట్ట కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రునికి అండగా నిలిచిన తోటి మిత్రులు ఆర్థిక సహాయం రూ.20 వేలు అందజేత.



**తరంగాలు జనవరి 13 చెన్నారావుపేట**

మిత్రునికి అండగా జాగృతి పాఠశాల మిత్రులుఅండగానిలిచారు..చెన్నారావుపేట మండలంమండల కేంద్రానికి చెందిన యాట అజయ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్రులు అజయ్ ఇంటికీ చేరుకొని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మనో ధైర్యాన్ని కల్పించి తోటి మిత్రులు అందించిన రూ.20వేలను అందించారు.ఈ కార్యక్రమంలో కేంచ ప్రవీణ్ అన్న బీరేంద్ర పులిశెరు రాజేందర్ వల్ల వేణు పల్లకొండ తిరుపతి వైనాల రాజు గాదగోని రాజు రొడ్డ కుమారస్వామి ఉపాధ్యాయుల బృందం నుండి రమాదేవి రమేష్ యాదగిరి లు ఆర్ధిక సాయం అందించారు


వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలందరికీ
సంక్రాంతి
శుభాకాంక్షలు...
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట


వర్ధన్నపేట మండల ప్రజలందరికీ
సంక్రాంతి
శుభాకాంక్షలు
బండారి సతీష్ గౌడ్
కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు
నరుకుడు వెంకటయ్య
మార్కెట్ కమిటీ చైర్మన్, వర్ధన్నపేట


మీ ఇల్లు ఆనందనిలయమై
సుఖసంతోషాలతో నిండి
ఉండాలని మనసార
కోరుకుంటూ...
వర్ధన్న పేట నియోజకవర్గ ప్రజలందరికి
సంక్రాంతి
శుభాకాంక్షలు
కౌడిగాని రాజేష్ ఖన్నా
PACS చైర్మన్ వర్ధన్నపేట, వరంగల్ జిల్లా